RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 339, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- మంగళవారం - 17 - మార్చి - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898




మీ సలహాలు స్వీకరిస్తాం..

## సభకు రండి

- "మా పనిలో ఏవైనా తప్పులుంటే చెప్పండి, తప్పకుండా మార్చుకుంటాం
- ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి, సభా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కనీస బాధ్యత
- ప్రజలు మార్పు కోరుకునే కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు

# హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

## రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయి

- ★ విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్
- ★ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుంది
- ★ క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది
- ★ పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నాం
- ★ శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు




హైదరాబాద్: హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. మిగతా.. 2లో

### మోదీ పర్యటనకు, ఇరాన్‌పై దాడికి సంబంధం లేదు

ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్




ప్రధాని మోదీ ఫిబ్రవరి 25-26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. (ఫిబ్రవరి 28న) ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు




'మహాలక్ష్మి' పథకంతో మహిళలకు

## రూ.9,222 కోట్లు ఆదా

తెలంగాణ గవర్నర్

- కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోంది
- గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం
- ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది
- ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది

హైదరాబాద్: ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా

# ఇకపై ఈ త్యాగమూర్తి విగ్రహం 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నిలుస్తుంది

## గత పాలనపై, రాజధాని విధ్వంసంపై ఆవేదన

- అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిర్మించి తీరుతాం
- అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం
- ఆర్యవైశ్యులకు భరోసా.. కీలక నిర్ణయాలు
- పవన్ చొరవతో 'అమరజీవి జలధార'





అమరావతి: తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైన పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా, ఆయన 58 రోజుల నిరాహారదీక్షకు గుర్తుగా అమరావతిలోని శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగనిరతికి ప్రతీక) మిగతా.. 2లో




### పశ్చిమ ఆసియా టెన్షన్: వేలాది విమానాలు రద్దు..

- 4,335 విమానాలను, విదేశీ సంస్థలు 1,187 విమానాలను రద్దు చేశాం
- ప్రయాణికుల భద్రతకే ప్రభుత్వం, విమానయాన సంస్థలు అత్యంత ప్రాధాన్యత ఇస్తాయి
- "సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో గగనతలాన్ని మూసివేసినప్పుడు అక్కడ విమానాలు నడపాల్సిన అవసరం లేదు'
- లోక్‌సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

### దేశంలో వంటగ్యాస్, పెట్రోల్,

## డీజిల్ కొరత లేదు

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి

అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉంది

ఎట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉంది

పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయి



ఢిల్లీ: వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. మిగతా.. 2లో

## సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.



## యువగళం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా

- భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు
- "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది
- ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చిం
- పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం.
- 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్

అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజారాజధాని అమరావతిలో తన హామీకి ప్రతిరూపంగా నిలిచిన 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన మిగతా.. 2లో

### హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ




డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు

### పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే

## మనకు స్వేచ్ఛ లభించింది

- పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కల్యాణ్
- గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు
- "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను"



అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, మిగతా.. 2లో

### తైవాన్ వద్ద మళ్లీ చైనా దూకుడు.. భారీగా యుద్ధ విమానాలు, నౌకల మోహరింపు




గడిచిన 24 గంటల్లో తమ ద్వీపం చుట్టూ 26 చైనా సైనిక విమానాలు, 7 నౌకలు సంచరించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి

వీటిలో 16 విమానాలు తమ వాయు రక్షణ గుర్తింపు జోన్ లోని ఉత్తర, మధ్య, నైరుతి ప్రాంతాల్లోకి ప్రవేశించాయి

### ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్...
## అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

ఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది. ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

### తైవాన్ వద్ద మళ్లీ చైనా దూకుడు..
## భారీగా యుద్ధ విమానాలు, నౌకల మోహరింపు

ఢిల్లీ: తైవాన్ జలసంధిలో గత రెండు వారాలకు పైగా కొనసాగిన అసాధారణ నిశ్శబ్దానికి తెరపడింది. చైనా తన సైనిక విమానాలు, నౌకలతో మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. గడిచిన 24 గంటల్లో తమ ద్వీపం చుట్టూ 26 చైనా సైనిక విమానాలు, 7 నౌకలు సంచరించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీటిలో 16 విమానాలు తమ వాయు రక్షణ గుర్తింపు జోన్ లోని ఉత్తర, మధ్య, నైరుతి ప్రాంతాల్లోకి ప్రవేశించాయని పేర్కొంది. ఫిబ్రవరి చివరి వారం నుంచి మార్చి మొదటి వారం వరకు తైవాన్ సమీపంలో చైనా సైనిక విమానాల కదలికలు దాదాపుగా నిలిచిపోయాయి. 2021 తర్వాత ఇంత ఎక్కువ కాలం పాటు చైనా విమానాల కార్యకలాపాలు ఆగడం ఇదే తొలిసారి. దీంతో చైనా తన వ్యూహాన్ని మార్చుకుందేమోనని, సైనిక శిక్షణ ప్రాధాన్యతలపై దృష్టి సారించి ఉండవచ్చని లేదా దౌత్యపరమైన చర్చల నేపథ్యంలో సంయమనం పాటిస్తుండవచ్చని విశ్లేషకులు భావించారు. అయితే, ఈ ఊహాగానాలకు తెరదించుతూ చైనా మళ్లీ తన దూకుడును ప్రదర్శించింది. తాజా పరిణామాల నేపథ్యంలో తైవాన్ అప్రమత్తమైంది. చైనా విమానాలు, నౌకల కదలికలను పర్యవేక్షించేందుకు తమ వాయు, నౌకా దళాలతో పాటు తీరప్రాంత క్షిపణి వ్యవస్థలను మోహరించినట్లు తెలిపింది. చైనా నుంచి కవ్వింపు చర్యలు మినహా ఎలాంటి దూకుడు చర్యలు చోటుచేసుకోలేదని అధికారులు తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో తైవాన్‌పై ఒత్తిడి పెంచే "గ్రే-జోన్" తంత్రంలో భాగంగా చైనా దాదాపు ప్రతిరోజూ తమ గగనతలంలోకి విమానాలను పంపుతోంది. రాజకీయంగా కీలకమైన సంఘటనల సమయంలో ఈ కార్యకలాపాల తీవ్రత మారుతూ ఉంటుంది. తమ నుంచి విడిపోయిన భూభాగంగా తైవాన్‌ను పరిగణించే చైనా, అవసరమైతే బలవంతంగానైనా విలీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, రెండు వారాల పాటు సైనిక విన్యాసాలను ఎందుకు నిలిపివేసింది, ఇప్పుడు మళ్లీ ఎందుకు ప్రారంభించింది అనే దానిపై బీజింగ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## మమతకు షాక్.. ఇద్దరు కీలక అధికారులపై ఈసీ వేటు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), హోం సెక్రటరీలను ఆ పదవుల నుంచి తప్పించింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ లేఖ రాసింది. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జగదీష్ ప్రసాద్ మీనాలను తక్షణమే బదిలీ చేయాలని ఆదేశించింది. వారి స్థానంలో కొత్త చీఫ్ సెక్రటరీగా 1993 బ్యాచ్ ఐఏఎస్ అధికారి దుష్యంత్ నరియాలాను, హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా 1997 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి సంఘమిత్ర ఘోష్‌ను నియమించింది. కొత్త అధికారులు బాధ్యతలు స్వీకరించి, నివేదిక ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు బదిలీ అయిన అధికారులకు ఎలాంటి ఎన్నికల సంబంధిత బాధ్యతలు అప్పగించవద్దని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నాహకాలను సమీక్షించిన తర్వాత, నిష్పాక్షికమైన పోలింగ్ నిర్వహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే మమతా బెనర్జీ ప్రభుత్వంలోని కీలక అధికారులపై ఈసీ వేటు వేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## పశ్చిమ ఆసియా టెన్షన్: వేలాది విమానాలు రద్దు..

ఢిల్లీ: పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా వేలాది విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. నాడు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ సంక్షోభం వల్ల భారత విమానయాన సంస్థలు 4,335 విమానాలను, విదేశీ సంస్థలు 1,187 విమానాలను రద్దు చేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకే ప్రభుత్వం, విమానయాన సంస్థలు అత్యంత ప్రాధాన్యత ఇస్తాయన్నారు. "సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో గగనతలాన్ని మూసివేసినప్పుడు అక్కడ విమానాలు నడపాల్సిన అవసరం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, విమానాల రద్దుతో అంతరాయం ఏర్పడినప్పటికీ, ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య కూడా దాదాపు 2,19,780 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు మంత్రి తెలిపారు. భారత విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ), పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతాల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. ఆయా ప్రాంతాల్లో గగనతలం తిరిగి తెరుచుకున్న తర్వాతే విమాన సర్వీసులు సాధారణ స్థితికి వస్తాయని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## మీ సలహాలు స్వీకరిస్తాం.. సభకు రండి
### కేసీఆర్‌కు కోమటిరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి, సభా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కనీస బాధ్యత అని ఆయన అన్నారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకునే కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని, ఆ తీర్పును స్వాగతించాలని కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ సభకు వచ్చి ప్రభుత్వ పనితీరుపై సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. "మా పనిలో ఏవైనా తప్పులుంటే చెప్పండి, తప్పకుండా మార్చుకుంటాం. కానీ, అసెంబ్లీకే రాకపోవడం సరికాదు," అని హితవు పలికారు. ఇటీవల కేసీఆర్ సభకు ఒక్క నిమిషం మాత్రమే హాజరై, గవర్నర్ ప్రసంగం ముగియకముందే వెళ్లిపోవడం, మరణించిన సభ్యులకు సంతాపం తెలిపేంత వరకు కూడా ఉండకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. ఫ్లోరైడ్ తో నల్లొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తే వారి జీవితాలు కూడా బాగుపడతాయని మంత్రి పేర్కొన్నారు.

### 'మహాలక్ష్మి' పథకంతో మహిళలకు
## రూ.9,222 కోట్లు ఆదా
### తెలంగాణ గవర్నర్



హైదరాబాద్: ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోంది. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోంది. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం" అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల
## ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

మొదటి పేజి తరువాయి

క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు.

### ఇకపై ఈ త్యాగమూర్తి విగ్రహం
## 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నిలుస్తుంది

మొదటి పేజి తరువాయి

ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగనిరతికి ప్రతీక) అని నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, నారాయణ, సవిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారుపేరు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. "అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మనందరి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి గుర్తుగా 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఉంది. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు, తెలుగు ప్రజలందరి వాడు. ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

గత పాలనపై, రాజధాని విధ్వంసంపై ఆవేదన

గత ఐదేళ్ల పాలనలో రాజధాని అమరావతిని విధ్వంసం చేసిన తీరుపై చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "తెలుగు జాతికి గుర్తింపు లేని రోజుల్లో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధిస్తే, గత పాలకులు రాజధానితో మూడు ముక్కలాట ఆడారు. అమరావతిని శ్మశానం అన్నారు, ఎడారి అన్నారు. రాజధాని లేని పరిస్థితి తీసుకొచ్చారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మొదట్లో ఎవరూ గుర్తించని విధంగానే, రాజధాని కోసం 34,000 ఎకరాల భూములిచ్చిన ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం అవమానించింది. 2019-24 మధ్య రాజధాని రైతులు చేసిన పోరాటం ఒక చరిత్ర," అని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఏర్పడిందని, అభివృద్ధి-సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మూడేళ్లలో అమరావతిని ఎలా అభివృద్ధి చేస్తామో మీరే చూస్తారు. 'నా రాజధాని అమరావతి' అని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం. రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. ఇప్పుడు దాని నిర్మాణాన్ని వేగవంతం చేశాం. వచ్చే పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం," అని హామీ ఇచ్చారు.

ఆర్యవైశ్యులకు భరోసా.. కీలక నిర్ణయాలు

ఈ సందర్భంగా ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకోలేని భయానక పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం లేదు. దానధర్మాలకు ముందుండే ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వారి మనోభావాలను గౌరవిస్తూ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తాం. వాసవీ మాత పుట్టిన పెనుగొండను 'వాసవీ పెనుగొండ'గా మారుస్తున్నాం. వేర్వేరు పేర్లతో ఉన్న ఉపకులాలన్నింటినీ 'ఆర్యవైశ్యులు'గా పరిగణిస్తూ త్వరలోనే జీవో తెస్తాం," అని ప్రకటించారు.

పవన్ చొరవతో 'అమరజీవి జలధార'

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ముందుకు తీసుకెళుతున్న, ఇంటింటికి నీళ్లిచ్చే కేంద్ర ప్రభుత్వ పథకం 'జల్ జీవన్ మిషన్'కు రాష్ట్రంలో 'అమరజీవి జలధార' అని పేరు పెడుతున్నట్లు చంద్రబాబు తెలిపారు. నీరు తాగే ప్రతీసారి ప్రజలు పొట్టి శ్రీరాములును స్మరించుకోవాలనేదే దీని ఉద్దేశమని వివరించారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నారని, దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్-1 రాష్ట్రంగా నిలపడమే అమరజీవికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని, కష్టకాలంలో సమిష్టిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

### దేశంలో వంటగ్యాస్, పెట్రోల్,
## డీజిల్ కొరత లేదు

మొదటి పేజి తరువాయి

పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

### పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే
## మనకు స్వేచ్ఛ లభించింది

మొదటి పేజి తరువాయి

ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### సీఎం అసమర్థత వల్లే నీటి హక్కుల్లో
## తెలంగాణకు అన్యాయం

మొదటి పేజి తరువాయి

తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు. "ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ మీటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే మీటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆర్ఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆర్ఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇస్తున్నారు? గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

### సీఎల్పీ సమావేశంలో
## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

### మోదీ పర్యటనకు, ఇరాన్‌పై దాడికి సంబంధం లేదు
## ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో భారత ప్రధాని మోదీ పర్యటనపై వస్తున్న విమర్శలకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ స్పష్టతనిచ్చారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు, ఆ వెంటనే ఇరాన్‌పై జరిగిన దాడులకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ ఫిబ్రవరి 25-26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత (ఫిబ్రవరి 28న) ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఈ క్రమాన్ని ఉటంకిస్తూ, పశ్చిమాసియా ఉద్రిక్తతలకు భారత్ మద్దతు ఇస్తోందన్నట్లుగా విపక్షాలు చేస్తున్న విమర్శలను ఇజ్రాయెల్ రాయబారి తోసిపుచ్చారు. ఆ ప్రాంతంలో పరిస్థితులు మోదీ పర్యటనకు ముందు నుంచే అస్థిరంగా ఉన్నాయని, ఆపరేషన్ చేపట్టేందుకు తమకు అవకాశం వచ్చినప్పుడే దాడులు చేశామని ఆయన వివరించారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన పూర్తిగా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఉద్దేశించినదని, దీనిని సైనిక చర్యలతో ముడిపెట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.

## హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ
### డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

ఢిల్లీ: హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. హార్ముజ్ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న చైనా సహా వివిధ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ట్రంప్ విజ్ఞప్తిపై స్పందించిన చైనా ఒక షరతు విధించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హార్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు తాము ముందుకు వస్తామని, కానీ అంతకంటే ముందు పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు విధించింది. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచించారు. ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈ నెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటనపై అమెరికాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హార్ముజ్ ప్రాంతం మీదుగా అధిక ప్రయోజనాలు పొందుతున్న దేశం చైనాయేనని ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. చైనా నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తన బీజింగ్ పర్యటనపై నిర్ణయం ఉంటుందని అన్నారు. కాగా, ట్రంప్ పిలుపును జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు పట్టించుకోలేదు.

## యువగళం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా

మొదటి పేజి తరువాయి

'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగశిల్పం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది. ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చింది. పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం. ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఈ విగ్రహానికి ఏం పేరు పెట్టాలని దూండి రాకేష్ అడిగినప్పుడు, ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను. ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతుంది" అని వివరించారు.

యువగళం హామీని నిలబెట్టుకున్నా

తాను తెలుగువాడినని, ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నానని, ఆ గౌరవాన్ని మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు అని లోకేశ్ అన్నారు. "యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిసి వారి సమస్యలు చర్చించాను. వారికిచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని ఇంత తక్కువ సమయంలో నిలబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విగ్రహంలోని 58 అడుగులు, ఆయన చేసిన 58 రోజుల దీక్షకు సంకేతం. మనం ఒక్కరోజు ఉపవాసం ఉండటానికే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్రం కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వాన్ని, ట్రస్ట్ సభ్యులను, అధికారులను ఆయన అభినందించారు.

నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన నిత్య పోరాటయోధుడని లోకేశ్ కొనియాడారు. "ఆయన స్వార్థం లేని ఉద్యమాలు చేశారు. గాంధీజీతో కలిసి సబర్మతి ఆశ్రమంలో పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లారు. నెల్లూరులో దళితుల ఆలయ ప్రవేశం కోసం, అంటరానితనంపై పోరాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడకపోవడం మహాపాపం అని ప్రకటించి, 'వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం' అని నిశ్చయించుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే చేస్తానన్న ఆయన స్ఫూర్తి నా యువగళం పాదయాత్రకు ప్రేరణగా నిలిచింది" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు 53.9 కిలోల బరువున్న పొట్టి శ్రీరాములు, 58వ రోజుకు 38.1 కిలోలకు పడిపోయారని, అయినా వెనకడుగు వేయకుండా ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని లోకేశ్ వివరించారు. ఆయన ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించి, ఢిల్లీని దిగివచ్చేలా చేసిందని, ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాసాన్ని ఉటంకిస్తూ, "పొట్టి శ్రీరాములు గారి దీక్ష తర్వాతే భారతదేశ చిత్రపటంపై భాషా ప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని గుహ అన్నారు. అందుకే ఆయనను 'భారతదేశ మెర్కాటర్'గా అభివర్ణించారు. 16వ శతాబ్దంలో ప్రపంచ పటాన్ని రూపొందించిన భౌగోళిక శాస్త్రవేత్త మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి చరిత్రను దేశం గుర్తుంచుకునేలా ఈ విగ్రహం దోహదపడుతుంది" అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రోశయ్యను స్మరించుకున్న లోకేశ్, ఆయన రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని లోకేష్ వెల్లడించారు. రాబోయే 12 నెలల్లో స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, అధికారులు, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# రాజంపేట లో.ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలలో పాల్గొన్న

## అకే పాటీ అమర్నాథ్ రెడ్డి



రాజంపేట. మహిన్యూస్. మార్చి:16 : 16-03-2026 సోమవారం నాడు ఉదయం 9 గంటలకు ఆంధ్ర రాష్ట్ర కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి మన ఆర్య వైశ్యుల ముద్దుబిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కారిక్రమాని కి మన రాజంపేట ఎమ్మెల్యే , వైస్సార్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌ : శ్రీ అకే పాటీ అమర్నాథ్ రెడ్డి ,రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్, రాజంపేట పార్లమెంట్ వైస్సార్సీపీ పార్టీవాణిజ్య విభాగం అధ్యక్షుడు సనిశెట్టి నవీన్ కుమార్ ,రాజంపేట శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సత్య నారాయణ గుప్త ,యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్ గుప్తా,రాఘవేంద్ర యూత్ ప్రెసిడెంట్ నరేష్ ,వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ ధనుష్ ,మరియు ఆర్య వైశ్య ప్రముఖులు ,అనుబంధ సమస్థలుపాల్గొన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాలి అర్పించడం జరిగింది.

# ఒంటిమిట్టలో రైతన్న - మీకోసం కార్యక్రమం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన




కడప మార్చి 16 మహి న్యూస్ కడప బ్యూరో డివిజన్‌లోని ఒంటిమిట్ట మండలం రాచేగుడిపల్లి గ్రామపంచాయతీలో "రైతన్న -- మీకోసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతులకు ప్రభుత్వ సేవలను మరింత దగ్గర చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (ఇూూ) సుబ్రహ్మణ్యేశ్వర రావు గారు రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి పంటల ప్రణాళిక, వాతావరణ మార్పులకు అనుగుణంగా అనుసరించాల్సిన వ్యవసాయ విధానాలపై రైతులకు సూచనలు అందించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం విధానాలను అనుసరించాలని ఆయన సూచించారు. అలాగే గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులతో మాట్లాడి పంటల నిర్వహణ, పండ్ల తోటలు, పశుసంపద అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్ విధానం, విత్తన గుళికలు తయారీ మరియు వాటి వినియోగంపై వివరించారు. భూమిని ఎప్పటికీ బీడుగా ఉంచకుండా పచ్చదనంతో ఉంచితే నేలలో పోషకాలు పెరిగి ప్రధాన పంట ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు. "రైతన్న -- మీకోసం" కార్యక్రమం ద్వారా అధికారులు గ్రామాల్లో రైతులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడం, సహజ వ్యవసాయం, పంటల నిర్వహణ, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక సూచనలు, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, అగ్రిటెక్ వినియోగం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సతీష్ గారు, ూూవీూ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి గారు, ఇూూ గారు, వ్యవసాయ శాఖ అధికారులు, ూూజీఖీ సిబ్బంది, జూూ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా "రైతన్న -- మీకోసం" కార్యక్రమం మార్చి 16, 17, 18 మరియు 23, 24, 25 తేదీలలో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.

# రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం

## రాజ్యసభలో ఎంపీ మేడా రఘునాథ రెడ్డి ప్రశ్న మైక్రో ఇరిగేషన్ సబ్సిడీపై కేంద్రం సమాధానం"




న్యూ ఢిల్లీ/రాజంపేట. మహిన్యూస్. మార్చి:16 : రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి మైక్రో ఇరిగేషన్ (డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు)పై కేంద్ర సబ్సిడీ పెంపు అంశంపై ప్రశ్నను లిఖితపూర్వకంగా అడిగారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న మరియు సన్నకారు రైతులకు, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని కరువు పీడిత జిల్లాల్లో సూక్ష్మ నీటిపారుదల కోసం కేంద్ర సబ్సిడీ మద్దతును 55 శాతం కేంద్ర సబ్సిడీని 90 శాతానికి పెంచే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించిందా? అని ఆయన ప్రశ్నించారు. దీనికి సమాధానంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి భగీరథ్ చౌదరి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి సమాధానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "పర్ డ్రాప్ మోర్ క్రాప్ పీడీఎంసీ" పథకం కింద చిన్న మరియు సన్నకారు రైతులకు 55% సబ్సిడీ, ఇతర రైతులకు 45% సబ్సిడీ అందజేస్తున్నారు. అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ పట్టా పొందిన లబ్ధిదారులకు 90% వరకు సబ్సిడీ అందిస్తారు. ఈ సబ్సిడీ విధానం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా అమలవుతుంది. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైతే అదనపు సబ్సిడీ టాప్-అప్ సబ్సిడీ ఇచ్చి రైతులకు 90% వరకు సహాయం అందించే అవకాశం ఉంది అని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2025--26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పీడీఎంసీ పథకం కింద ప్రారంభంలో ?241.91 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆ కేటాయింపును ?291.91 కోట్లకు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇంకా మైక్రో ఇరిగేషన్ విస్తరణకు సహాయం చేయడానికి నాబార్డ్ ద్వారా "మైక్రో ఇరిగేషన్ ఫండ్ ఏం ఎల్ ఎఫ్ " ఏర్పాటు చేసినట్లు కూడా కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఫండ్ ద్వారా రాష్ట్రాలు రుణం తీసుకొని అదనపు సబ్సిడీ ఇవ్వడానికి అవకాశం ఉందని వెల్లడించింది. మైక్రో ఇరిగేషన్ విస్తరణ ద్వారా నీటి సంరక్షణతో పాటు రైతుల ఆదాయం పెరగడానికి ఇది ఉపయోగపడుతుందని ఎంపీ మేడా రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.

# దక్షిణ కాశీ శివాలయం లో సుబ్బరాయుడు స్వామిజి ఆధ్వర్యంలో పూజలు





కడప మార్చి 16 మహి న్యూస్ కడప బ్యూరో: సిద్ధవటం మండలం మాధవరం వన్ గ్రామపంచాయతీ 11 రోడ్ లో వెలసిన దక్షిణ కాశీ శివాలయంలో సోమవారం సుబ్బరాయుడు స్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి అభిషేకం హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలు నిర్మాణం చేపట్టడం జరిగిందని అప్పటి నుండి ఇప్పటివరకు ప్రతినిత్యం శివుడికి పూజలు నిర్వహిస్తూ భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు ఈ ఆలయంలో 108 లింగాలను ప్రతిష్ఠించడం జరిగిందని ఇక్కడ వెలిసిన స్వామి వారు ఎంతో మహిమ గల వారిని ఇష్టకామేశ్వరి దేవి అమ్మవారు ఆరడుగుల రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని స్వామి వారి పేర్కొన్నారు



# జిల్లాలో పలువురు తహశీల్దార్ల బదిలీలు..!!

కడప, మహి న్యూస్ మార్చి 16 : పరిపాలనా సౌలభ్యంలో భాగంగా జిల్లా రెవెన్యూ శాఖలో పలువురు తహశీల్దార్లకు బదిలీలు, మరో ఇరువురికి ఇతర నియామకాలను చేపడుతూ.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహశీల్దార్ల వివరాలు ఇలా ఉన్నాయి.

1. కడప కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె . విజయ కుమార్.. ప్రొద్దుటూరు తహసీల్దార్ గా బదిలీ. 2. బద్వేలు తహసీల్దార్ డి . ఉదయ భాస్కర్ రాజు.. పోరుమామిళ్ల తహసీల్దార్ గా బదిలీ. 3. బి.కోడూరు తహసీల్దార్ యు. దస్తగిరయ్య.. రాజంపేట తహసీల్దార్ గా బదిలీ. 4. కాశినాయన తహశీల్దార్ వి . వెంకటసుబ్బయ్య.. పులివెందుల ఒ/ఓ ఆర్డీఓ డిపి ఓ గా బదిలీ. 5. చెన్నూరు తహసీల్దార్ టి. సరస్వతి... కడప ల్యాండ్ రిఫార్మ్స్ స్పెషల్ తహసీల్దార్ గా బదిలీ. 6. పులివెందుల ఒ /ఓ ఆర్డీఓ డి ఏ ఒ జి . రవీంద్ర రెడ్డి.. కలసపాడు తహసీల్దార్ గా బదిలీ. 7. సింహాద్రిపురం తహసీల్దార్ కె. వెంకట సైనాథ్ రెడ్డి.. జమ్మలమడుగు తహసీల్దార్ గా బదిలీ. 8. వేంపల్లి తహసీల్దార్ వై. హరినాథ రెడ్డి.. రాజుపాలెం తహసీల్దార్ గా బదిలీ. 9. జమ్మలమడుగు తహసీల్దార్.. పి . శ్రీనివాస రెడ్డి, కమలాపురం తహసీల్దార్ గా బదిలీ. 10. ఎర్రగుంట్ల తహసీల్దార్ కె . శోభన్ బాబు.. పెండ్లిమర్రి తహసీల్దార్ గా బదిలీ. 11. ప్రొద్దుటూరు తహసీల్దార్ వి. గంగయ్య.. కడప కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బదిలీ. 12. రాజంపేట తహసీల్దార్ ఎస్. పీర్ మున్నీ.. బద్వేల్ తహసీల్దార్ గా బదిలీ. 13. నందలూరు తహసీల్దార్ జి . అమరేశ్వరి.. ఎర్రగుంట్ల తహసీల్దార్ గా బదిలీ. 14. టి . సుండుపల్లి తహసీల్దార్ ఎస్. మహబూబ్ చాంద్... కడప తహసీల్దార్ గా బదిలీ చేస్తూ అయ్యారు. అలాగే మైలవరం తహసీల్దార్ ఎం. లక్ష్మీనారాయణ, కలసపాడు తహసీల్దార్ జి.వి. మధుర వాణి లను తదుపరి కొత్త నియామకాల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ అదేశించడమైనది.

# బ్యాంక్ రుణాలు -బ్రోకర్ల మధ్య వివాదాలు

## అదనపు రుణాలు సెటిల్మెంట్లతో పేలవంగా విక్రయాలు - దేశం దాటిన బ్యాంకు రుణ యంత్రాలు.

రైల్వే కోదూరు.మహిన్యూస్. మార్చి:16: పర్సెంటేజ్ ల కోసం అక్రమంగా మంజూరు చేసిన రుణాల వ్యవహారం దళారుల మధ్య వివాదాలకు చోటు చేసుకునే రుణ రచ్చలు రోడ్డుకిక్కాయి. దీంతో ఎక్కడపడితే అక్కడ బ్రోకర్ల మధ్య వివాదాలు తారస్థాయికి చేరి రైల్వే





కోదూరు కెనరా బ్యాంక్ ను వీధికి ఈడ్చినట్లు బ్యాంకు పరువు బజారున పెట్టినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే కొంతమంది బ్రోకర్లు కెనరా బ్యాంకు లోని రుణాలు అందించే ప్రధానమైన అధికారితో చేతులు కలిపినట్లు తెలుస్తుంది. దీంతో మంజూరైన రుణములో 40, 60 అంటూ ఆ అధికారికి ఆశ కల్పించడంతో ఆయన విధులను మరచి ఉద్యోగ జీవితాన్నే పణంగా పెట్టి అక్రమ రుణాలు మంజూరు చేయుటకు కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది. దీంతో మొదలుకొని 30 లక్షలు మొదలుకొని కోటి 30 లక్షలు వరకు విలువచేసే భారీ యంత్రాలను కొంతమంది బినామీ పేర్లన బ్రోకర్లు తెచ్చిన నకిలీ పత్రాలతో రుణాలు మంజూరు చేసి దళారులు, అధికారులు కలిసి 40% లబ్ధిదారులకు,60 శాతం చొప్పున అందజేసినట్లు తెలిసింది. ఇంత భారీ మొత్తంలో భారీ యంత్రాలకు బ్యాంకు రుణాలు ఇచ్చి 40 శాతం బ్రోకర్లతో కలిసి పంచుకుని 60 శాతంతో జారీచేసిన యంత్రాలను లబ్ధిదారులను బినామీలుగా పెట్టుకున్నా కొంతమంది బ్రోకర్లు వాటిని పేలవంగా షోరూం నుంచి బయటికి రాగానే అతి తక్కువ ధరకే విదేశీయులకు విక్రయించి ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు కాస్తో కూస్తో అందజేసి మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లావాదేవీలు జరిపిన బ్రోకరే మింగేసినట్లు తెలుస్తుంది. దీంతో బ్యాంకు అందజేసిన వాహనాలు లేవు, రుణం మొత్తం కూడా లబ్ధిదారులకు అందలేదు. ఇలాంటివి రైల్వే కోదూరు లోని ఒక కెనరా బ్యాంక్ నుంచి దాదాపు నాలుగు నుంచి పది భారీ యంత్రాలు రుణాల రూపంలో అందజేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం లబ్ధిదారులను ప్రశ్నిస్తే ఏదో సంతకాలు పెట్టామే తప్ప ఆ పత్రాలు గిత్రాలన్నీ మాకు సంబంధం లేదని అదంతా బ్రోకరే తయారు చేసుకున్నారని బ్యాంకు అధికారులకు తెలిపినట్లు తెలిసింది. దీంతో ఇచ్చిన రుణాలు ఈఎంఐలు వసూలు కాక గట్టిగా అడిగితే బ్రోకర్లతో లాలూచీపడి అధికారుల అసలు బాగోతం ఎక్కడ బయట పడుతుందోనని రుణాలు ఇచ్చిన బ్యాంకు అధికారి దొంగకు తేలు కుట్టినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఒకరు బదిలీపై కూడా తిరుపతి కెనరా బ్యాంకుకు వెళ్లినట్లు తెలుస్తుంది అక్కడ కూడా ఇదే బ్రోకర్ తో ఇలాంటి లావాదేవీలే కొనసాగిస్తున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి అసలు లబ్ధిదారులకు రుణం మొత్తం కానీ మంజూరు చేసిన యంత్రాలు కానీ అందకపోవడం ఒక ఎత్తు అయితే ఈఎంఐలు కట్టమని బ్యాంకు అధికారులు ఇళ్ల వద్దకు వెళ్లడంతో ఈ లబ్ధిదారులు వీరిని మోసగించిన బ్రోకర్ల మధ్య వివాదాలు తీవ్ర స్థాయిలో ఘర్షణలకు దారితీస్తున్నాయి ఇటీవల ఇలాంటి ఘర్షణలు కూడా జరిగినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ కోదూరు కెనరా బ్యాంక్ వ్యవహారం రోడ్డుకెక్కి ఆ నోట ఈ నోట బాగా చర్చలకు దారితీసింది. ఈ రుణాలపట్ల కొంతమంది బ్యాంకు అధికారులను సమాచార చట్టహక్కు ద్వారా వివరాలు కోరినట్లు కూడా తెలుస్తుంది. సంబంధిత బ్యాంకు అధికారులు వీలైనంత త్వరలో మంజూరు చేసిన బోగస్ రుణాలను వెంటనే పూర్తిస్థాయిలో కట్టించుకుని గట్టెక్కకపోతే దీనివలన బ్యాంకులలో ఎంతమందికి ముప్పు వాటిల్లుతుందో అసలు లబ్ధిదారులు బయటికి వస్తే బ్రోకర్లు చేసిన నకిలీ వ్యవహారాలు బయటపడి వారి పరిస్థితి ఏ స్థాయికి దారితీస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# ఆర్ఎంఎస్ ర్యాంకును సాధించిన మురళి యుపి స్కూల్ విద్యార్థిని అభినందించిన

## సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి. మహిన్యూస్. మార్చి.:16: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మురళి యుపి స్కూల్ విద్యార్థి పణి రామ్ వర్మ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ఆర్. ఏం. ఎస్. ప్రవే శ పరీక్షలో 150 మార్కులకు గాను 138 మార్కులు సాధించి దక్షిణ భారతదేశంలో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గారు అభినందించారు సోమవారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో పణి రామ్ వర్మను మరియు ఆయన తల్లిదండ్రులను ప్రసాద్ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి నుండి మురళి యుపి స్కూల్ విద్యార్థి ఆర్ఎంఎస్ ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. దేశంలోనే అతి తక్కువ స్కూల్స్ ఉన్న రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రతి ఏడాది మురళి యుపి స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు అలాగే జవహర్ నవోదయ, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కొండూరు మురళీమోహన్ రాజు, విద్యార్థి తండ్రి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు

# వేలూరు వి ఐ ట్ లో విద్యా పర్యటన - ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పొందిన జీసీఎంఏ కడప విద్యార్థులు



కడప మహి న్యూస్ మార్చి 16. : ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆటానమస్), కడపలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు విద్యార్థులు మరియు అధ్యాపకులు తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థ అయిన వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వెల్లూరు క్యాంపస్‌ను విద్యా పర్యటనగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు విట్ లోని కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని సందర్శించి అక్కడి అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశోధనా సదుపాయాలు మరియు ఆధునిక సాంకేతిక మౌలిక వసతులను పరిశీలించారు. అక్కడి అధ్యాపకులు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు అక్కడి ప్రయోగశాలల్లో జరుగుతున్న పరిశోధనల గురించి తెలుసుకొని, భవిష్యత్తులో సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలపై విలువైన సమాచారం పొందారు. అదేవిధంగా విట్ క్యాంపస్‌లోని ఆధునిక లైబ్రరీ, ఇన్నోవేషన్ సెంటర్లు మరియు స్టార్ట్-అప్ ఇంక్యుబేషన్ సౌకర్యాలను కూడా సందర్శించి పరిశోధన మరియు ఆవిష్కరణలకు అనుకూలమైన విద్యా వాతావరణాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగంలో జరుగుతున్న తాజా అభివృద్ధులను తెలుసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత విద్య మరియు పరిశోధన అవకాశాలపై స్పష్టతను పొందారు. విద్యార్థుల సమగ్ర విద్యా అభివృద్ధి కోసం ఇటువంటి అకడమిక్ విజిట్స్ ఎంతో ప్రయోజనకరమని కళాశాల ప్రిన్సిపాల్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రముఖ ఉన్నత విద్యాసంస్థల పరిశోధన వాతావరణాన్ని పరిచయం చేయాలని కళాశాల యాజమాన్యం పేర్కొంది. డీబీటీ స్టార్ కళాశాల కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఈ విద్యా పర్యటనలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు శ్రీమతి వై. అనిత, టి. మనోహర్ రెడ్డి, బి. రేణుకా దేవి మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత యువకుల అనుమానస్పద మృతి కేసులో సంచలన మలుపు

## సీన్ రీ-కన్స్ట్రక్షన్‌లో బయటపడ్డ నిజాలు మిత్రుల మరణాలు వీడియో తీసి తర్వాత డిలీట్ చేశానని చెప్పిన సతీష్ స్నేహితుడు



బ్రహ్మంగారి మఠం/కడప. మహిన్యూస్. మార్చి:16: బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో జరిగిన దళిత యువకుల జంట హత్యలు సతీష్ ,ఓబులేసు మరణాలను చూసి కూడా ఏమీ తెలియనట్టు సతీష్ వాళ్ళ అమ్మ దగ్గరికి వెళ్లి సతీష్ ఎక్కడికి వెళ్ళాడు అని అడిగిన సంతోష్ తప్పుగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సై పైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేయాలి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముడమాల గ్రామానికి చెందిన సతీష్, గుండాపురం గ్రామానికి చెందిన ఓబులేసు మరణాల వెనకున్న మిస్టరీ ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా సేదించాలని సత్యాలను దాయొద్దని అసత్యాలను ముందుకు తీసుకురావద్దని ఏది జరిగిందో శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలతో సమాజం ముందుకు తీసుకురావాలని మైదుకూరు డిఎస్పి కి జిల్లా ఎస్పీకి గుర్తు చేస్తున్నానని ఆయన అన్నారు. ఫిబ్రవరి 5 6 తేదీలలో బయటపడ్డ డెడ్ బాడీలకు సంబంధించిన మిస్టరీ బయట పెట్టాలి. ఎవరైతే మృతి చెందిన ప్రతిష్ ఓబులేసుతో కాలవ గట్టు వరకు వెళ్లిన ముడమాల గ్రామానికి చెందిన యువకుడు సంతోష్ నిన్నటి వరకు పోలీసులను సమాజాన్ని నమ్మిస్తూ నేను వాళ్లతో కలిసి కొద్ది దూరమే వెళ్లాను మా అమ్మ ఫోన్ చేయడంతో అక్కడనుండి నేను వెనక్కి వచ్చాను అని పోలీసులను సమాజాన్ని నమ్మిస్తూ వచ్చాడు అని ఆయన తెలిపారు. కానీ ఈరోజు ఇచ్చిన సమాచారం స్పష్టంగా కనిపించింది నిన్నటి వరకు సత్యాన్ని



దాస్తూ వచ్చాడు ఇప్పుడు రెండో మాట మాట్లాడుతూ నా కళ్ళ ముందే సతీష్ ఓబులేసు కాలవ గట్టు నుండి నీళ్లలో పడి మునిగిపోయారని సతీష్ స్నేహితుడు సంతోష్ చెప్పాడు. స్వయంగా సంతోష్ చెప్పాడు ఆ సమయంలో మద్యం సేవించలేదని మరి ఐదు మీటర్ల లోతు గల కాలవ గట్టు మీద నుంచి పడిపోతే మరి డెడ్ బాడీ ల పైన ఎలాంటి గాయాలు లేవని ఆయన అన్నారు. మరి సతీష్ బాడీ 20 మీటర్ల దూరం వెళ్తే 70 కేజీల బరువు ఉన్న ఓబులేసు బాడీ మూడు కిలోమీటర్లు ఎలా వెళ్లిందని ఆయన అన్నారు. డెడ్ బాడీ లు కొట్టుకు వెళ్తున్న సమయంలో నేను వీడియో తీసి డిలీట్ చేశానని సంతోష్ చెప్పాడు డిలీట్ అయిన వీడియో బయట పెట్టాలి ఎందుకంటే సతీష్ ను ఓబులేసును ఎవరైనా పట్టుకొని నీళ్లలో ముంచి చంపేశారా లేక ఇంకేమైనా జరిగి ఉండొచ్చా నోటికి లక్ష శాతం సంతోష్ ముందే వాళ్ల మరణాలు జరిగాయని ఆయన అన్నారు. అదే సమయంలో సంతోష్ ఇంటికి వచ్చి మృతి చెందిన సతీష్ వాళ్ళ తల్లి దగ్గరికి వచ్చి సతీష్ వచ్చాడా అని అడగడంతో వాస్తవాలు కప్పిపుచడం ప్రయత్నం చేశాడని ఒక సాక్ష్యం కనబడుతుంది. అదే విధంగా సంతోష్ పోలీసులకు అందుబాటులో ఉన్నాడే తప్ప మరి ఎక్కడ కనిపించలేదు. ముగ్గురు కలిసే వెళ్లినప్పుడు మరి ఇద్దరూ కలవలో పడి కొట్టుకొని వెళ్తున్నప్పుడు మరి ముందుగా ఇంటికి వచ్చి వాళ్ళు పడిపోయారు కాలవలో అని ఎవరికి చెప్పకపోవడం నేను అక్కడ ఉన్నాను అనే నిజం కూడా చెప్పకపోవడంతో వాస్తవాలు కప్పిపుచ్చుతున్నాడని మనకు స్పష్టంగా తెలుస్తుంది అని ఆయన అన్నారు. వాస్తవాలు బయటికి రావాలని చేయడమే తప్ప ఒకరి మీద నిందె మోపాలని మా ఉద్దేశం కాదని ఆయన తెలిపారు. హత్యల లేక ప్రమాదం చేత మరణాల వాస్తవానికి ప్రమాద వంద శాత మరణం కాదని ఏదైనా జరగ ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విషయం పై మృతి చెందిన ఓబులేష్ అక్క ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చి సమయానికి ఎస్సై తీసుకోలేదు.తీసుకున్న ఫిర్యాదు ఎఫ్ఐఆర్ కట్టలేదు ఇచ్చిన ఫిర్యాదుకు విరుద్ధంగా చెప్పని విషయాలు కూడా ఫిర్యాదులు రాసుకొని ఎఫ్ఐఆర్ కట్టడం ఎస్సై చేశాడని ఆయన తెలిపారు. ఓబులేసు ఐదో తారీకు చనిపోతే ఓబులేసు పైన ఇచ్చిన ఫిర్యాదు సతీష్ మరసటి రోజు దొరికితే ఇద్దరికీ కలిపి ఓబులమ్మ ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై రాసుకున్నాడని కేసును తప్పుదావ పట్టించడానికి కేసు నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసిన ఎస్ఐ కాబట్టి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సై పైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలని ఆయన అన్నారు. ఇక ఏ మాత్రం ఆలయం చేయకుండా ఇద్దరి యువకుల మరణాల వెనకున్న మిస్టర్ని చేదించాలి. ఇంకా పూర్తి సమాచారం సంతోష్ దగ్గర ఉంది కాబట్టి సంతోషిని అదుపులోకి తీసుకొని నిజాలు బయటపెట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్సై పోలీసులు ఎమ్మార్పీఎస్ అనుబంధ ప్రజా సంఘాలు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బయటపడ్డ డెడ్ బాడీలకు సంబంధించిన మిస్టరీ బయట పెట్టాలి. ఎవరైతే మృతి చెందిన ప్రతిష్ ఓబులేసుతో కాలవ గట్టు వరకు వెళ్లిన ముడమాల గ్రామానికి చెందిన యువకుడు సంతోష్ నిన్నటి వరకు పోలీసులను సమాజాన్ని నమ్మిస్తూ నేను వాళ్లతో కలిసి కొద్ది దూరమే వెళ్లాను మా అమ్మ ఫోన్ చేయడంతో అక్కడనుండి నేను వెనక్కి వచ్చాను అని పోలీసులను సమాజాన్ని నమ్మిస్తూ వచ్చాడు అని ఆయన తెలిపారు. కానీ ఈరోజు ఇచ్చిన సమాచారం స్పష్టంగా కనిపించింది నిన్నటి వరకు సత్యాన్ని దాస్తూ వచ్చాడు ఇప్పుడు రెండో మాట మాట్లాడుతూ నా కళ్ళ ముందే సతీష్ ఓబులేసు కాలవ గట్టు నుండి నీళ్లలో పడి మునిగిపోయారని సతీష్ స్నేహితుడు సంతోష్ చెప్పాడు. స్వయంగా సంతోష్ చెప్పాడు ఆ సమయంలో మద్యం సేవించలేదని మరి ఐదు మీటర్ల లోతు గల కాలవ గట్టు మీద నుంచి పడిపోతే మరి డెడ్ బాడీ ల పైన ఎలాంటి గాయాలు లేవని ఆయన అన్నారు. మరి సతీష్ బాడీ 20 మీటర్ల దూరం వెళ్తే 70 కేజీల బరువు ఉన్న ఓబులేసు బాడీ మూడు కిలోమీటర్లు ఎలా వెళ్లిందని ఆయన అన్నారు. డెడ్ బాడీ లు కొట్టుకు వెళ్తున్న సమయంలో నేను వీడియో తీసి డిలీట్ చేశానని సంతోష్ చెప్పాడు డిలీట్ అయిన వీడియో బయట పెట్టాలి ఎందుకంటే సతీష్ ను ఓబులేసును ఎవరైనా పట్టుకొని నీళ్లలో ముంచి చంపేశారా లేక ఇంకేమైనా జరిగి ఉండొచ్చా నోటికి లక్ష శాతం సంతోష్ ముందే వాళ్ల మరణాలు జరిగాయని ఆయన అన్నారు. అదే సమయంలో సంతోష్ ఇంటికి వచ్చి మృతి చెందిన సతీష్ వాళ్ళ తల్లి దగ్గరికి వచ్చి సతీష్ వచ్చాడా అని అడగడంతో వాస్తవాలు కప్పిపుచడం ప్రయత్నం చేశాడని ఒక సాక్ష్యం కనబడుతుంది. అదే విధంగా సంతోష్ పోలీసులకు అందుబాటులో ఉన్నాడే తప్ప మరి ఎక్కడ కనిపించలేదు. ముగ్గురు కలిసే వెళ్లినప్పుడు మరి ఇద్దరూ కలవలో పడి కొట్టుకొని వెళ్తున్నప్పుడు మరి ముందుగా ఇంటికి వచ్చి వాళ్లు పడిపోయారు కాలవలో అని ఎవరికి చెప్పకపోవడం నేను అక్కడ ఉన్నాను అనే నిజం కూడా చెప్పకపోవడంతో వాస్తవాలు కప్పిపుచ్చుతున్నాడని మనకు స్పష్టంగా తెలుస్తుంది అని ఆయన అన్నారు. వాస్తవాలు బయటికి రావాలని చేయడమే తప్ప ఒకరి మీద నిందె మోపాలని మా ఉద్దేశం కాదని ఆయన తెలిపారు. హత్యల లేక ప్రమాదం చేత మరణాల వాస్తవానికి ప్రమాద వంద శాత మరణం కాదని ఏదైనా జరగ ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విషయం పై మృతి చెందిన ఓబులేష్ అక్క ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చి సమయానికి ఎస్సై తీసుకోలేదు.తీసుకున్న ఫిర్యాదు ఎఫ్ఐఆర్ కట్టలేదు ఇచ్చిన ఫిర్యాదుకు విరుద్ధంగా చెప్పని విషయాలు కూడా ఫిర్యాదులు రాసుకొని ఎఫ్ఐఆర్ కట్టడం ఎస్సై చేశాడని ఆయన తెలిపారు. ఓబులేసు ఐదో తారీకు చనిపోతే ఓబులేసు పైన ఇచ్చిన ఫిర్యాదు సతీష్ మరసటి రోజు దొరికితే ఇద్దరికీ కలిపి ఓబులమ్మ ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై రాసుకున్నాడని కేసును తప్పుదావ పట్టించడానికి కేసు నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసిన ఎస్ఐ కాబట్టి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సై పైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలని ఆయన అన్నారు. ఇక ఏ మాత్రం ఆలయం చేయకుండా ఇద్దరి యువకుల మరణాల వెనకున్న మిస్టర్ని చేదించాలి. ఇంకా పూర్తి సమాచారం సంతోష్ దగ్గర ఉంది కాబట్టి సంతోషిని అదుపులోకి తీసుకొని నిజాలు బయటపెట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్సై పోలీసులు ఎమ్మార్పీఎస్ అనుబంధ ప్రజా సంఘాలు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రసాయన రహిత సాగుపై మహిళలకు శిక్షణ

## పనపాకంలో పద్మావతి వర్సిటీ 'రూసా' కార్యక్రమం




చంద్రగిరి,మహి న్యూస్, మార్చి 16 : ఎరువులతో నిండిన వ్యవసాయం నుండి ప్రకృతి సాగు వైపు మహిళలను మళ్లించేందుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నడుం బిగించింది. మహిళా అధ్యయన విభాగం ఆధ్వర్యంలో 'రూసా' ప్రాజెక్టులో భాగంగా చంద్రగిరి మండలం పనపాకంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. మహిళా రైతులను సామాజిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

### సామాజిక పారిశ్రామికవేత్తలుగా మహిళలు

కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ పి. నీరజ మాట్లాడుతూ.. భూమిని విషతుల్యం చేసే రసాయన పద్ధతులకు స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని కోరారు. మూడు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో సేంద్రియ ఎరువుల తయారీ, సహజ కీటక నాశక విధానాలు మరియు నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రాక్టికల్స్‌తో అవగాహన కల్పిస్తామన్నారు. తద్వారా మహిళలు సొంతంగా నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేస్తూ ఆర్థికంగా ఎదగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

### తక్కువ పెట్టుబడి.. సుస్థిర రాబడి

రైతు సాధికార సంస్థ మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి మాట్లాడుతూ.. సహజ వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, భూమి సారం పెరిగి ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని తెలిపారు. మహిళలు ఈ పద్ధతులను అందిపుచ్చుకుని ఆరోగ్యవంతమైన సమాజానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధి సునీత, ఐసీఆర్పీలు మరియు పనపాకం పరిసర గ్రామాల నుండి సుమారు 27 మంది మహిళా రైతులు పాల్గొని శిక్షణ పొందారు.

# బంగారు పాల్యం మండల అధికారులను కలిసిన

## రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర,సంస్థ కమిటీ సభ్యులు

**త్వరలో జిల్లా స్థాయిలో ఆర్ టీ ఐ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం.**

**న్యాయం కోసం పోరాటాలు చేస్తాం. రాష్ట్ర ఆర్.టి.ఐ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర.**



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మండలం మార్చి 16.మహి న్యూస్, : చిత్తూరు జిల్లా,బంగారుపాలెం మండలం లో సోమవారం మండల పరిధిలోని అధికారులను (ఆర్టిఐ )ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ ఆర్టీఐ సభ్యులు మండల ఆర్టిఐ సభ్యులు అందరూ కలిసి మండల అధికారులైన ప్రభుత్వ



వైద్యాధికారి డాక్టర్ శిరీష, మండల హౌసింగ్ ఏఈ జ్ఞాన శేఖర్, మండల ఎంఈఓ 2 రమేష్, మండల పిఆర్ ఏఈ కృష్ణయ్య, మండల సిడిపిఓ వినత శ్రీ, మండల ఏపిఎం రవి,సెక్రెటరీ శేషు,



వీఆర్వో వెంకటరత్నం, వీరందరిని సోమవారం అధికారం గా ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ కమిటీ సభ్యులు కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, వెంకటేష్ రెడ్డి, రెడ్డప్ప, మొగిలేష్, సుందర్ రాజ్,జయచంద్ర, శ్రీనివాసులు, పవన్, చిట్టి, రాహుల్, రఘు, మోహన్, ప్రతాప్, భరత్, వేణు నాయుడు, తదితరులు ఆర్టీఐ సంస్థ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

# భద్రకాళి వీరభద్ర స్వామికి రుద్రాభిషేకం, సింహ వాహనంపై ఊరేగింపు కార్యక్రమంలో పెరియంబాడి వాసులు



చిత్తూరు జిల్లా/ యాదమరి మార్చి 16.మహి న్యూస్, : చిత్తూరు జిల్లా యాదమరి మండలం లో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు మూడో వార్షికోత్సవ కార్యక్రమాలు మూడవరోజు పెరియంబాడి రజక కులస్తులు ముమ్మరంగా సోమవారం నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో యాదమరి మండలం, పెరియంబాడీ గ్రామానికి చెందిన కె.దామావతిఢ కె.కేశవయ్య గార్ల కుమారుడు కే.చైతన్య, హేమసుధ ఢ పాల్గుణ ఢసన్స్ వారి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి రుద్రాభిషేకం, రుద్ర హోమములు విశేష అలంకరణ తో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం మొలకమడుగు గ్రామ వాస్తవ్యులు హేమ ఢ పరంధామ రెడ్డి గార్ల కుమారుడు డి.జ్ఞానేందర్ రెడ్డి ఢ మానస వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 7:30 గంటలకు సింహ వాహనంపై శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని 10:30 గంటల వరకు ఊరేగించారు. భక్తులు స్వామి వారికి టెంకాయలను సమర్పించి కర్పూర హారతులు ఇచ్చి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. రాత్రి సింహ వాహనానికి ఉభయ దారులుగా పెరియంబాడీ గ్రామ వాస్తవ్యులు (లేట్) కే.మనోహర్ ఢ సన్స్, చంద్రశేఖర్ ఢ సన్స్, లోకనాథం ఢ జ్యోతి కుమార్తె మౌనిక, శంకరయ్య ఢ సన్స్, గుణశేఖర్ ఢ కుమార్తెలు, (లేట్ )వరదయ్య కుమారుడు సి. వేణుఢ సన్స్, కే.భక్తవత్సలం ఢ రేవతి ఢ సన్,( లేట్) బాలకృష్ణ ఢ (లేట్) పుష్పావతి అమ్మ గార్ల కుమారుడు సంతోష్ ఢ శ్రీదేవి వారి ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, టపాకాయలు పేలుస్తూ, బ్యాండ్ వాయిద్యాలతో అంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఇకపై జరిగే రెండు రోజుల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు సి.రవి, కె. భక్తవత్సలం, సప్లయర్స్ మురగయ్య, నాగరాజు భక్తులకు తెలిపారు





# సిద్ధేశ్వరస్వామి వారికి ప్రదోష కాల అభిషేకం



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మార్చి 16.మహి న్యూస్, : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం వద్ద చీకూరుపల్లి కొండపై వెలసిన శ్రీపార్వతి సమేత సిద్దేశ్వరస్వామి వారికి సోమవారం రాత్రి ప్రదోష కాల అభిషేఖాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి అభిషేక సేవలో పాల్గొనడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు ప్రదోషకాల అభిషేకంలో పాల్గొని వారి మ్రొక్కుబడులను తీర్చుకున్నారు.



# సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ సరఫరాపై వ్యాప్తి చెందుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధిమీనా



వై ఎస్ ఆర్ కడప,మహి న్యూస్ మార్చి16: సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ సరఫరాపై వ్యాప్తి చెందుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... జిల్లా లో గ్యాస్ సరఫరా సాధారణంగాకొనసాగుతోందని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.వైఎస్సార్ కడప జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీ లకు ప్రత్యేక అధికారులను నియమించి,జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.జిల్లా లో వినియోగ దారుల అవసరాలకు తగిన విధంగా ఎల్‌పీజీ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, గృహ అవసరాలకు గ్యాస్ కొరత ఉండదని స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్‌ను పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు పూర్తైన తర్వాత మాత్రమే చేసుకోవాలని సూచించారు.అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయరాదని తెలిపారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే నిత్యావసరాల చట్టం -- 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.

# భక్తులకు సౌకర్యవంతంగా విస్తృత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్

బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు : టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

ఒంటిమిట్ట/తిరుమల,మహి న్యూస్,మార్చి 16 : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన సేవలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్ట టీటీడీ అతిథి గృహంలో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా శ్రీరామనవమి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్కులు, సూచిక బోర్డులు, పారిశుద్ధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి అన్ని విభాగాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.




### బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు : టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు చేపట్టాలని ఆయన సూచించారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ మరియు పుష్పాలంకరణలు చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీవారి సేవకులు, పోలీస్ సిబ్బంది, టీటీడీ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వేసవి దృష్ట్యా కళ్యాణ వేదిక వద్ద నీటితో పిచికారీ చేయాలని, వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పార్కింగ్ సమస్యలు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. గ్యాలరీల్లో నిర్వహణ పటిష్టంగా ఉండాలని, ప్రతి గ్యాలరీలో అన్నప్రసాదాలు, తాగునీరు, శ్రీవారి సేవకులు మరియు సంబంధిత అధికారిని ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు ప్రణాళికాబద్ధంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

### భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత : సివిఎస్వో కేవీ మురళీకృష్ణ

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు పోలీసుల సమన్వయంతో పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నామని టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తెలిపారు. కమాండ్ కంట్రోల్ ద్వారా భక్తులకు సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది, శ్రీవారి సేవకులు ఈ నెంబర్ ద్వారా సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు, టీటీడీ సీఈ సత్యనారాయణ, ఎస్.ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, నరసింహమూర్తి, డిప్యూటీ ఈవోలు సెల్వం, శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జి.ఎల్.ఎన్. శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి ఆంధ్రకే కాదు దేశానికి ఒక స్ఫూర్తిప్రదాత

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ. రాజేంద్రన్

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 16 : స్థానిక కలెక్టరేట్లోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని సమీక్ష సమావేశ మందిరంలోసోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ. రాజేంద్రన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఇన్చార్జి కలెక్టర్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పి. యుగంధర్, రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ పీ. తిరుమగల్, స్టేట్ బీ సీ కార్పొరేషన్ డైరెక్టర్ , జి అమర్నాథ్, ఆర్యవైశ్య రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నరసింహులు శెట్టి, తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్న పేరు వినగానే తనకు మొదట గుర్తొచ్చే పేరు అమరజీవి పొట్టి శ్రీరాములు పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రకే కాదు, భారతదేశం మొత్తానికి ఒక స్ఫూర్తిప్రదాత అని, దేశం గర్వించదగ్గ వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన విభజించాలా లేక పరిపాలనా సౌలభ్యం కోసమా అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు, 'భాష' అనేది ప్రజలను కలిపి ఉంచే ఒక బలమైన శక్తి అని పొట్టి శ్రీరాములు నిరూపించారన్నారు. భాష తెలిస్తేనే అక్కడి సంస్కృతి అర్థమవుతుందని, ఆయన చేసిన పోరాటం వల్లే నేడు మనమంతా ఈ స్థితిలో ఉన్నామన్నారు. దయచేసి అందరూ కూడా ఆయన స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అందరికీ పొట్టి శ్రీరాములు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, 58 రోజులుపాటు నిరాహారదీక్ష చేసి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేయడంతో తెలుగు వారికంటూ ఒక రాష్ట్రం ఏర్పడటం జరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు లాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు తెలియాలని, మన రాష్ట్రం ఎలా ఏర్పడిందని తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. అమరావతి రాజధానిలో పొట్టి శ్రీరాములు గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.

### ఆర్యవైశ్య రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నరసింహులు శెట్టి,

మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు నిస్వార్థంగా పోరాడి ప్రాణాలు వదిలారన్నారు. ఇటువంటి మహనీయుల త్యాగం ఫలించాలంటే అందరం కలిసి ఉండాలన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా ఏర్పాటు చేసిందని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఆర్యవైశ్య ప్రెసిడెంట ద్వారకనాథ, జనరల్ సెక్రెటరీ ఏం శర్వాన్ బిజెపి జిల్లా ఈసీ మెంబర్ సత్య, మహేంద్ర, శ్రీనివాస్ మూర్తి, డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బిన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి..

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి..

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ. రాజేంద్రన్

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 16: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ సిస్టం , పి జి ఆర్ ఎస్) మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అలాగే అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ. రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఎ. రాజేంద్రన్ , కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, అర్బన్ ఎమ్మార్వో , కులశేఖర్, రూరల్ ఎంఆర్ఓ కళ్యాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని అర్జీదారులకు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోతప్పనిసరిగాపరిష్కరించాలన్నారు.

ఈరోజు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నందు ప్రజల నుంచి వినతలు స్వీకరించారు

మొత్తం : 95

రెవిన్యూ మరియు సర్వే శాఖ 59 పంచాయతీ రాజ్ 2 , పోలీస్ 6, డీఈవో 2, డిఆర్డిఏ 12, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 3, అనిమల్ హస్బెండ్రీ 2, ×జణా 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2 , ఏపీ ఎస్ ఆర్ టీ సి 2, కమర్షియల్ టాక్స్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డ్స్ తో ప్రజాకళలకు పట్టం కట్టిన రేవంత్ రెడ్డి

## డా. జీ.వీ. వెన్నెల - చైర్మన్, తెలంగాణ సాంస్కృతిక సారథి

ఆల్వాల్ మహీన్యూస్ మార్చి 16.: కళ కళ కోసమే కాదు, కళ సామాజిక ప్రయోజనం కోసం, పాట వినోదం కోసం కాదు పాట సమాజ హితం కోసం ప్రజల ఆశలు ఆవేదనలే పల్లె పాటలు వారి మనసు ఆకళింపు చేసుకోవడానికి కళ ఒక శక్తివంతమైన ఆయుధం. ప్రజా సంస్కృతికి గొంతుక అయిన గద్దర్, ఆధునిక తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో అత్యంత ప్రభావశీల వ్యక్తుల్లో ఒకరు గద్దర్. తన పాటల ద్వారా, ప్రదర్శనల ద్వారా గద్దర్ సంప్రదాయ జానపద కళలను సామాజిక, రాజకీయ వ్యక్తీకరణకు శక్తివంతమైన మాధ్యమంగా మార్చాడు. జననాట్యమండలితో అనుబంధంగా ఉంటూ బుర్రకథ, ఒగ్గుకథ, జముకుల కథ వంటి జానపద కళారూపాలను వినియోగించి అణగారిన వర్గాల జీవితం, వ్యవసాయ కూలీల కష్టాలు, సామాజిక పోరాటాల కథలను ప్రజలకు వినిపించాడు. గద్దర్ ప్రదర్శనలు ఆట, పాట, మాటల సమ్మేళనంగా ఉండేవి. పురాణ కథలకే పరిమితం కాకుండా భూమిలేని రైతులు, పేదరికం, కుల వివక్ష, దోపిడీ వంటి సమస్యలను తన కళారూపాల ద్వారా ప్రతిబింబించాడు. అతని పాటలు నిరసన స్వరాలుగా మారి విప్లవోద్యమాలకూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికీ సాంస్కృతిక చైతన్యాన్ని కల్పించాయి.తెలంగాణ భాషావ్యాప్తికి, సాంస్కృతిక వికాసానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందనడానికి నిదర్శనం గత రెండు సంవత్సరాలుగా ప్రజాకళలకు, కళాకారులకు, రచయితలకు, దర్శకులకు, సాంకేతిక నిపుణులకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తున్నారు. తెలంగాణలో దశాబ్దాల కాలం నుంచి భాషా, సాహిత్య సాంస్కృతిక, కళల పరిరక్షణకు కృషి చేస్తున్న సంస్థల సేవలను మరింత ప్రోత్సహించేందుకు ఆయా సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇస్తూ రేవంత్ రెడ్డి "సృజనాత్మక శతాబ్దం - వినోదరంగ భవిష్యత్తు" అని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో చిత్రరంగం అత్యున్నత స్థాయికి వెళ్లాలని కాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ ఎదుగుదలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తూ భారత్ ఫ్యూచర్ సిటీలో స్టూడియోలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచ స్థాయిలో ఐరిష్ రచయిత నాటకరంగ పితామహుడు ఆస్కార్ వైల్డ్, భారతీయ సినిమాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, స్వర్ణ కమలం అవార్డు, అస్సాంలో ప్రముఖ గాయకుడు భూపేన్ హజారికాకు ఇచ్చిన గౌరవం ఎంత గొప్పదో, తెలంగాణ ప్రభుత్వం కూడా గద్దర్‌కు అదే స్థాయి గౌరవాన్ని ఇచ్చింది. గద్దర్ పేరుతో



అవార్డులు ఇవ్వడం కళాకారులకు మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమాలకు కూడా గౌరవం ఇచ్చినట్టే. కొత్త కథలు, కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఆలోచనతో గద్దర్ అవార్డులు ముందుకు రావడం అభినందనీయం, ఇదే సమయంలో సినీ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలంటే ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మళ్లీ నంది అవార్డులు కాకుండా ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావ భావలతో ఎన్నో ప్రదర్శనలిచ్చి బుర్రకథా ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్, నటుడు, ప్రజా రచయిత, గాయకుడు పేరుతో ముందుకు రావాలి . " గండపెండేరాలూ, ఊరేగింపులూ, సన్మానాలూ, పద్మశ్రీలూ అన్నీ కలిపి, నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటి కాదు" అని తన కళను ప్రజా ప్రయోజనానికే అంకితం చేసిన ప్రజా కళాకారుడు నాజర్. గద్దర్ పేరుతో పురస్కారాలు ఇవ్వడం తెలంగాణ సంస్కృతి, పోరాట చరిత్రకు గుర్తింపుగా నిలుస్తుంది. విప్లవ గాయకుడు గద్దర్ ప్రజల మనసుల్లో ఎప్పటికీ జీవించే వ్యక్తి, ఆయన పాటలు సమాజంలో చైతన్యం తీసుకు వచ్చాయి, ప్రజలను ఆలోచింపజేశాయి. తెలంగాణ గడ్డపై ప్రతి ఇంట్లో గద్దర్ వంటి స్ఫూర్తిదాయక వ్యక్తులు ఉంటారు, అలాంటి మహానుభావుడి పేరుతో ప్రభుత్వం అవార్డులు ఏర్పాటు చేయడం నిజంగా గర్వకారణమం. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చే నంది పురస్కారాలకు ఎంతో గౌరవం ఉండేది, కానీ గత కొన్ని సంవత్సరాలుగా అవి నిలిచిపోవడంతో సినీ పరిశ్రమలో ఒక లోటు ఏర్పడిందని అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో అవార్డులు ప్రారంభించడం ద్వారా కళాకారులకు మళ్లీ ప్రోత్సాహం కలిగింది . ముఖ్యంగా ఈ అవార్డుల్లో యువతరానికి ఎక్కువ అవకాశాలు రావడం సంతోషకరం అని తెలంగాణ ప్రజానీకం భావిస్తుంది. ఉత్తమ నటులు, దర్శకులు, గాయకులు వంటి అనేక విభాగాల్లో కొత్త ప్రతిభ కనిపించడం సినీ రంగానికి మంచి సంకేతమని అని భావించి ఉత్తమ పౌర సమాజ నిర్మాణంలో చిత్ర పరిశ్రమకు అంటూ ఒక అర్థం ఉండాలని భావించి కళాకారులను అభివృద్ధి వైపు సంక్షేమం వైపు ఆలోచించడానికి వారిని అభినందించడానికి గద్దర్ ని స్ఫూర్తిగా తీసుకోవడం ప్రజాకళలకు పట్టం కట్టడమే.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు



నంద్యాల, మహి న్యూస్, మార్చి 16:- జిల్లాలో వంట గ్యాస్ (ఎల్పీజీ) సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అపోహలకు లోనవకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదు స్వీకరణలో భాగంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా, పర్యవేక్షణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ప్రతిరోజూ సగటున సుమారు 10,000 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయన్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. అయితే గత 3--4 రోజులుగా గ్యాస్ బుకింగ్స్ సంఖ్య అసాధారణంగా పెరిగి రోజుకు సుమారు 46,000కు చేరుకుందని, కొంతమంది వినియోగదారులు ఖాళీ సిలిండర్లు లేకపోయినా ముందస్తుగా బుకింగ్స్ చేస్తున్నట్లు గుర్తించినట్టు చెప్పారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జేసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 35 గ్యాస్ ఏజెన్సీల కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించామన్నారు. ఈ అధికారులు ప్రతి ఆరు గంటలకు ఒకసారి గ్యాస్ స్టాక్, బుకింగ్స్ మరియు డెలివరీ వివరాలను సమీక్షించి నివేదికలు సమర్పించాలని ఆదేశించామన్నారు. గ్యాస్ సిలిండర్ల మళ్లింపు లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అక్రమాలను అరికట్టేందుకు ఆర్డీవోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## సంక్షేమ సంస్థలకు ప్రాధాన్యత

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, సంక్షేమ వసతిగృహాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు (జీజీహెచ్ వంటి) సంస్థల్లో గ్యాస్ కొరత లేకుండా అవసరమైన సిలిండర్ల సరఫరాను ప్రాధాన్యతతో అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు

గ్యాస్ సరఫరా సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్లో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కాల్ సెంటర్లో వెల్ఫేర్, హెల్త్ మరియు ఎడ్యుకేషన్ విభాగాల ప్రతినిధులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# రైతన్న - మీకోసం కార్యక్రమంతో రైతులకు చేయూత

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి

నంద్యాల, మహి న్యూస్, మార్చి 16 :- రైతులకు అవసరమైన సహాయక సహకారాలను అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసే దిశగా "రైతన్న -- మీకోసం" కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం "రైతన్న - మీకోసం" కార్యక్రమంపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అవసరమైన సేవలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 16 నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైతే మార్చి 23 నుంచి 25 వరకు మరో విడతగా కూడా కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చోట సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు మొబైల్ ఫోన్లో ఫార్మర్ యాప్ ఇన్స్టాల్ చేయించడంతో పాటు రైతులకు ఫార్మర్ ఐడీ రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ యాప్ ద్వారా రైతుల పంట వివరాలు, భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటలు, పంటలకు తలెత్తే చీడపీడల వివరాలు వంటి సమాచారం సమగ్రంగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డీఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా ప్రారంభం





నంద్యాల, మహి న్యూస్, మార్చి 16 :- నాబార్డ్ ఆర్థిక సహాయంతో అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాను నంద్యాల పట్టణంలోని జె.కే ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ నంద్యాల జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కార్తీక్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహారావు తదితరులు పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ ఉత్పత్తులను తయారు చేయడమే కాకుండా మార్కెటింగ్ అవకాశాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకేజింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఆదాయం సాధించవచ్చని తెలిపారు. నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కార్తీక్ మాట్లాడుతూ ఇలాంటి మేళాల ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తయారయ్యే ఉత్పత్తులను తెలుసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు ఒకరితో ఒకరు అనుభవాలు పంచుకోవడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహారావు మాట్లాడుతూ వినియోగదారుడు మరియు ఉత్పత్తిదారుడు మధ్య నేరుగా అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మకాలు నిర్వహిస్తున్నందున నంద్యాల పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన మహిళలు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొన్ని స్వయం సహాయక సంఘాలు కూడా తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. మేళాలో మంగళగిరి చీరలు, చీరాల చేనేత వస్త్రాలు, పొందూరు ఖద్దరు, వన్గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, జూట్ బ్యాగులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, పోచంపల్లి చీరలు, వెంకటగిరి చీరలు, ధర్మవరం చీరలు, చెక్కతో తయారు చేసిన బొమ్మలు తదితర ఉత్పత్తులను ప్రదర్శనకు మరియు అమ్మకానికి ఉంచారు. నంద్యాల ప్రాంత ప్రజలు ఈ మేళాను సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల, మహి న్యూస్, మార్చి 16:- అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన విషయం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ అమరావతిలో ఆయన 58 రోజుల నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలు, త్యాగస్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అక్షరాంధ్ర పరీక్షలు విజయవంతం - పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి



నంద్యాల, మహి న్యూస్, మార్చి 16:- జిల్లాలో నిర్వహించిన అక్షరాంధ్ర కార్యక్రమం పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు ముందు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర పరీక్షలు విజయవంతం - అధికారులను అభినందించిన కలెక్టర్

జిల్లాలో మొత్తం 1,01,181 మంది అభ్యాసకులు పరీక్ష రాయాల్సి ఉండగా 1,00,993 మంది హాజరై పరీక్ష రాశారని, కేవలం 88 మంది మాత్రమే గైర్హాజరయ్యారని వెల్లడించారు. తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన వయోజన విద్య, డిఆర్డిఏ, డ్వామా, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. అయితే విధులకు హాజరుకాని స్పెషల్ అధికారులకు మెమోలు జారీ చేస్తామన్నారు. అభ్యాసకుల మార్కులను ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తక్షణమే నిర్ణీత యాప్లో నమోదు చేసి వాట్సాప్ గ్రూపులో ధృవీకరించాలని ఆదేశించారు.

## పదో తరగతి పరీక్షలపై సమీక్ష

జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మొత్తం 25,035 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, అందులో 15,000 మంది ప్రభుత్వ పాఠశాలల నుంచి, 10,035 మంది ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉన్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మెడికల్ క్యాంపులు వంటి కనీస వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పారిశుధ్యం మరియు తాగునీటి సరఫరాను మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని సూచించారు.

## పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు తప్పనిసరి

పరీక్ష గదులు విద్యార్థులకు అనుకూలంగా ఉండాలని, సరైన గాలి వెలుతురు ఉండేలా కిటికీలు, తలుపులు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తమకు కేటాయించిన పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడాలని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, పరిశుభ్రమైన టాయిలెట్లు, సరైన బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు ఉండేలా చూడాలని తెలిపారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఏ ఆర్టీసీ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థులు ఎండలో నిలబడకుండా షెడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. 25 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఈ పరీక్షలు పునాది కావడంతో ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

## ఈ-ఆఫీస్ వ్యవస్థ అమలు

కోర్టు కేసులకు సంబంధించిన కౌంటర్, వకాలాత్ ఫైళ్లతో సహా అన్ని ఫైళ్లు ఇకపై ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిజికల్ కాపీలపై సంతకాలకు ముందు ఈ-ఆఫీస్లో అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీఓ మరియు కలెక్టర్ కార్యాలయాల మధ్య జరిగే ఫైళ్ల కదలికలు కూడా పూర్తిగా ఈ-ఆఫీస్లోనే ఉండాలని తెలిపారు.

## హాస్టళ్లలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పష్టత

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, హాస్టళ్లకు సరిపడా సరఫరా ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 155 హాస్టళ్లను తహసీల్దార్లు తనిఖీ చేయాలని ఆదేశించారు.

## వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు

రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ సేవల వినియోగంలో రాష్ట్రం 17వ స్థానంనుంచి 9వ స్థానానికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. 95523 00009 నంబర్కు "ఎఱ" అని మెసేజ్ పంపడం ద్వారా పార్సెల్ బుకింగ్, హాల్ టికెట్లు, మార్కుల వివరాలు వంటి అనేక సేవలను పొందవచ్చని వివరించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యక్రమాల్లో పాల్గొనే వారు ఈ సేవలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు.

## పి4 మానిటరింగ్ - మార్గదర్శి కార్యక్రమం

పి4 మానిటరింగ్లో భాగంగా మార్గదర్శులను 'బంగారు కుటుంబం'తో ట్యాగింగ్ చేయడం పూర్తిగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ప్రతినిధులు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రతి మార్గదర్శికి ఒక బంగారు కుటుంబాన్ని కేటాయించడం 100 శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు.

## కౌశలం అసెస్మెంట్పై అసంతృప్తి

జిల్లాలో 49,931 మంది అర్హులలో కేవలం 10,324 మంది మాత్రమే స్కిల్ డెవలప్మెంట్ టెస్ట్కు హాజరుకావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారిలో 4,071 మంది మాత్రమే అర్హత సాధించారని తెలిపారు. మిగిలిన వారు ఎందుకు హాజరు కాలేదో అధికారులు సమీక్షించాలని ఆదేశించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్, ఆరోగ్య సూచికలపై దృష్టి

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు సాధించేందుకు క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. సెకండరీ హెల్త్ సూచికల్లో జిల్లా వెనుకబడి ఉందని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

## ఎల్ నినో ప్రభావం - ముందస్తు చర్యలు

నంద్యాల జిల్లాల్లో ఎల్ నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఐలాండ్ల వద్ద గ్రీన్ షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే ఉపాధిహామీ, పీఆర్ పనులపై కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రజా ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్ ద్వారా 240 దరఖాస్తుల స్వీకరణ



నంద్యాల, మహి న్యూస్, మార్చి 16 :- ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా, వాటిని నిర్ణీత సమయంలో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పరిష్కరించాల్సిన 2,797 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అలాగే రీ-ఓపెన్ అయిన 293 దరఖాస్తులను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, వాటిని ముందుగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 అర్జీల స్వీకరణ

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 138 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి - 7, అడంగల్ సవరణలకు సంబంధించినవి - 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించినవి - 22, 22-ఎ భూములకు సంబంధించినవి - 8, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి - 24, రెవెన్యూ కోర్టు విచారణలు / ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి -- 34, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి - 34, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి - 7 వచ్చాయని కలెక్టర్ వివరించారు.

## పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

1) సంజామల మండలం రామభద్రపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ తన తండ్రికి ఎనిమిది మంది సంతానం ఉన్నప్పటికీ, ముగ్గురు సంతానం అనుమతి లేకుండా నకిలీ సంతకాలతో కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం పొందుతూ ఆస్తి భాగాల పంపిణీకి ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే భాగాల పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీఓను ఆదేశించారు. అలాగే కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ చేపట్టాలని సంజామల తహశీల్దార్ను ఆదేశించారు. 2) పగిడ్యాల మండలానికి చెందిన జి. సువర్ణ తాను వైకల్యంతో బాధపడుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. 3) బేతంచెర్ల మండలం బుగ్గనపల్లె గ్రామానికి చెందిన పుల్లన్న తన తండ్రి పేరు మీద ఉన్న పొలంలోకి మనవడు ప్రవేశించనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే ఆ భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్లో నమోదు చేయడం వల్ల భూ లావాదేవీలు జరగడం లేదని జిల్లా కలెక్టర్కు దరఖాస్తు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బేతంచెర్ల తహశీల్దార్ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎండల తీవ్రతలతో ఆస్తి , ప్రాణ నష్టం జరగరాదు

## జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ




కర్నూలు, మహి న్యూస్, మార్చి 16 :- జిల్లాలో కొనసాగుతున్న ఎండల తీవ్రత వలన ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులను కోరిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ. సోమవారం సాయంకాలం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎండల తీవ్రతను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు తీసుకొనవలసిన పలు సూచనలు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ జారీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... జిల్లాలో ఎండల తీవ్రత వలన ఆస్తి మరియు నష్టాలు ప్రాణ నష్టాలు జరగకుండా జిల్లా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

### జారీ చేసిన ముఖ్యమైన సూచనలు:-

మున్సిపాలిటీల ట్రాఫిక్ జంక్షన్ నందు నీడ సౌకర్యం కల్పించాలి.

అన్ని ముఖ్యమైన బస్టాండ్లు, బస్సు షెల్టర్ లలో త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.

పాఠశాలలలో, కాలేజీలలో పరిశుభ్రమైన త్రాగునీరు మరియు విద్యార్థులకు ఎండ తగలకుండా చర్యలు తీసుకోవాలి. డి డబ్ల్యు ఎం ఏ , డి ఆర్ డి ఏ లకు పనిచేసే వారికి, వ్యవసాయ పనులు చేసే వారికి , పారిశ్రామికులు పనిచేసే ప్రదేశాలు , ఫ్యాక్టరీలలో పరిశుభ్రమైన త్రాగునీరు ,మజ్జిగ , నీడ సౌకర్యం ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామ వార్డు సెక్రటరీల ద్వారా , స్వయం సహాయక బృందాల ద్వారా , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవసరమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని, దేవస్థానాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు , మజ్జిగ, నీటి మరియు నీడ వసతులు కల్పించాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేసేది లేకుండా చూడాలని , జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాలు అన్నివేళలా ప్రమాదాలు నివారించడానికి తయారుగా ఉండాలని అగ్నిమాపక యంత్రాలు , సిబ్బందిని , నీటిని అందుబాటులో ఉంచుకోవాలని , గ్రామాలలో గడ్డివాముల దగ్గర మంటలను ఆర్పే నిమిత్తం నీటి సౌకర్యం కలిగి ఉండాలని , పొలాలలో ఉన్న బావులు , చెరువులు , మైనింగ్ తర్వాత ఏర్పడ్డ నీటి కుంటల దగ్గర పిల్లలు స్నానాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదం ఉన్నది అన్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని , అడవులలో మంటలు ఏర్పడకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలను అన్ని విధాల అవగాహన కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముఖ్యమైన ప్రదేశాలలో వడదెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారులు డైలీ స్టేటస్ రిపోర్టును సాయంకాలం 3 గంటల్లోగా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని డిఆర్ఓ కోరారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి సురేష్ కుమార్ ,డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ జఫ్రూల్లా,ఆర్ టి సి ఆర్ ఎం శ్రీనివాసులు,జె డి అగ్రికల్చర్ వరలక్ష్మి,కర్నూలు మున్సిపల్ అడిషనల్ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి, డ్వామా పిడి మాధవి లత, జిల్లా ఫైర్ ఆఫీసర్.భరత్ కుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, డిఆర్డిఏ ఐసిడిఎస్ సూపర్డెంట్, ఫారెస్ట్ అధికారులు, సహాయ పంచాయతీ అధికారి మొదలగు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని తహసీల్దారులు , మండల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పోలీస్ బెటాలియన్ లో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం



కడప మార్చి 16 మహి న్యూస్ కడప బ్యూరో: సిద్ధవటం మండలం భాకరాపేట 11వ పోలీస్ బెటాలియన్ లో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ కే. ఆనంద రెడ్డి హాజరయినారు ముందుగా అయన



పొట్టి శ్రీరాములు చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులుఅర్పిచారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి యైన మహాపురుషుడు. మరియు మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ, అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ శ్రీ పి రాజ శేఖర్ మరియు డి. యెస్ .పి / అసిస్టెంట్ కమాండెంట్ ,శ్రీ కె వెంకటప్ప , RIs, RSIs, ARSIs, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్న

## - టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు



కడప మార్చి 16 మహి న్యూస్ బ్యూరో : ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకునేందుకు సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు ఒంటిమిట్ట చేరుకున్నారు ఆయనకు ఆలయ అర్చకులు ఘన



స్వాగతం పలికి ఆలయంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పరిపాలన భవనం నందు టిడిపి రాజంపేట నియోజకవర్గ



ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కలిసి పలు విషయాలపై చర్చించారు అనంతరం తిరుమల తరహాలో ఒంటిమిట్టలో నిత్య అన్నదానం కార్యక్రమాన్ని టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయంలో భక్తులకు నిత్యం మూడు పూటలా అన్నదానం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం మొదలైందని తెలియజేశారు

# ఇసుక రీచ్ కేంద్రాన్ని రద్దు చేయాలని

# స్పందనాలో జిల్లా కలెక్టర్ కు వినతి



సుండుపల్లి /కడప. మహిన్యూస్. మార్చి.:16: మండలంలోని యర్రమనేనిపాళెం దగ్గర గతంలో కేటాయించిన యిసుక రీచ్ కేంద్రం వారు కేటాయించిన దానికంటే ఎక్కువ లోతుగా పూర్తిగా దాదాపు 25 అడుగుల లోతుమయం చేసి సుమారు 5 అయిదు కిలో మీటర్ల పైబడి దూరంతో భూగర్భజలాలు అడుగంటిపోయే విధంగా మిషనరీతో యిసుక త్రవ్వకాలు చేసి వందలాది టిప్పర్లతో యితర రాష్ట్రాలకు యిసుకను రవాణా చేస్తున్నారు. దీని వలన బాహుదానది పరివాహక ప్రాంతాలలో వున్న సుమారు 35 వేల మంది పై చిలుకు భాదిత ప్రజలకు, రైతులకు త్రాగునీరు, సాగు నీరు బోర్ల నుండి, పిల్లర్ల నుండి నీరు అందక నీరు రావడం లేదు. దీని వలన ప్రజలు అనేక రకాలుగా ముఖ్యంగా వేసవి కాలం అయినందున చాలా యిబ్బందులు పడుతున్నారని యీ యిసుక రీచ్ వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున గతంలో కేటాయించిన యిసుక రీచ్ కేంద్రాన్ని యుద్ధప్రాదికన తక్షణమే రద్దు చేయించి యిసుకను తోడకుండా, తరలించకుండా పూర్తిగా నిలుపుదల చేయాలని బాహుదానది పరివాహక ప్రాంతాల భాదిత ప్రజల ఆందోళన మేరకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని బహుదానది పరివాహక ప్రాంతంలలోని ప్రజలకు న్యాయం చేయాలని విన్నవించారు. జనసేన నాయకులతో పార్టీ రైతులు పాల్గొన్నారు

# నరసింహా స్వామి డబ్బు పోయినట్టేనా!

# ఈ పరీక్షల్లో ఫలితం దక్కేనా?



రైల్వే కోడూరు.మహిన్యూస్. మార్చి:16: నరసింహస్వామి ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మీ కృప మాకు ఉండేనా కాపీలు జరిగేనా పరీక్షల్లో బాగా పాసు అయ్యేమా లేదా ఇచ్చిన ముడుపులు మూటగట్టి నూతిలో వేసినట్టేనా అంటూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి పుల్లంపేట రైల్వే కోడూరు మండలాలకు చెందిన పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులు వేడుకుంటున్నారు. ఇలా విద్యార్థులు వేడుకోవడం చూస్తుంటే నిజంగా స్వామిని వేడుకుంటున్నారేమో అనుకుంటే మాత్రం పొరపాటే ఈయన అసలైన దేవుడు కాదు ఈయన పిల్లల పాలిట శాపంగా మారిన ఏటా లక్షలు దండుకుని కాపీలు రాయిస్తానని బుకాయించి ఓ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడే ఈ నరసింహస్వామి. ప్రతి ఏటా ఈయన అందరికీ కావలసినంత అందజేసి అందరినీ అదుపు చేసి స్క్వాడ్, సిట్టింగ్ స్కవాడు, పోలీసులతో సహా అందరికీ ముట్టజెప్పి మీకు సజావుగా కాపీలు రాయిస్తానని ఏటా లక్షలాది రూపాయలుపిల్లలు నుంచి వస్తువులు చేసి మింగేస్తున్న వైనం విధితమే. అదే ప్రకారమే ఈ ఏడాది కూడా అధిక మొత్తంలోనే పరీక్ష రాసే పదవ తరగతి పిల్లల వద్ద వసూలు చేసినట్లు తెలిసింది. అయితే కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లతో మాస్ కాపీయింగ్ కు ఎలాంటి చోటు ఇవ్వకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధమైంది. దీంతో ఈసారి పిల్లలకు నరసింహస్వామి అభయం ఉండకపోవచ్చు, ఆయన ఇచ్చే వరాలు కూడా ఫలించకపోవడం అనేది నిక్కచ్చిగా తెలుస్తుంది . దీనిని బట్టి చూస్తే అందరూ పాస్ అయితే తనతోనే జరిగినట్లు, ఫెయిల్ అయితే పాస్ అయిన వారి కష్టాలే వారికి ఫలితంగా మిగులుతాయి. ఆ తరువాత ఈయన మీద పడే రికవరీ వసూళ్ల భారం ఎలా ఉంటుందో తెలుస్తుంది. అధికారులు దీనిని ముందే పసిగట్టి పాఠశాలల్లో పిల్లలను పాస్ చేయిస్తానని బుకాయించి వసూలు చేసిన లక్షల రూపాయలను రికవరీ చేసి వారిపై తగు చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఒంటిమిట్టలో నిరంతరాయంగా అన్నప్రసాదాల వితరణ - టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు





ఒంటిమిట్ట / తిరుపతి, మహి న్యూస్ మార్చి 16: ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణి చేస్తామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఒంటిమిట్టలోని పరిపాలనా భవనంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. మీడియాతో మాట్లాడిన ముఖ్యాంశాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామిబ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి ఏప్రిల్ 5 తేదీ వరకు 9 రోజులు పాటు వైభవంగా నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర విభజన అనంతరం శ్రీరామనవమి ఉత్సవాలు ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగ నిర్వహిస్తున్నాం - టిటిడి ఆధ్వర్యంలో 2016 నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహిస్తున్నాం. - 14వ శతాబ్దంలో ఆలయ నిర్మాణం ప్రారంభమై



17వ శతాబ్దంలో ముగిసిందని శాసనాలు చెబుతున్నాయి - క్రీ. శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని నిర్మాణం ప్రారంభించారు - విజయనగర రాజులు అంతరాలయము ,రంగ మండపం ,మహా ప్రాంగణం గోపురం నిర్మించారు ఏప్రిల్ 1 తేదీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు - రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు - శ్రీ సీతారాముల కళ్యాణానికి విచ్చేసేభక్తులకు ఉచితంగా రూ. 50 విలువగల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అందిస్తాం. - భక్తులకు అన్నప్రసాదాలు త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేస్తాం. - జిల్లా అధికారులు, టిటిడి సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేస్తున్నాం. - శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రపంచవ్యాప్తంగా వీక్షించడానికి ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందిస్తాం. - రూ. 4 కోట్ల రూపాయలతో విద్యుత్ దీపాలంకరణ ఎల్ఈడి , పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు - రూ. 20. 17 కోట్లతో 108 అడుగుల జాంబవంతుడు విగ్రహం నిర్మించేలా చర్యలు చేపడుతున్నాం - మాస్టర్ ప్లాన్ లో భాగంలో 37 కోట్లతో 100 గదులు నిర్మిస్తున్నాం - ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఈరోజు నుంచి ఒంటిమిట్టలో భక్తులకు మూడు పూటలా అన్నప్రసాదాలు అందిస్తున్నాం.

### అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు ప్రారంభించారు. గత ఏడాది శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్టకు విచ్చేసే భక్తులకు అన్నప్రసాదాలను నిరంతరంగా అందించాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. భక్తులకు అన్నప్రసాదాలను అందించేందుకు జర్మన్ షెడ్ ను ఏర్పాటు చేశారు. అందులో భక్తులు కూర్చుని అన్నప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు.

### ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్న టిటిడి ఛైర్మెన్

అంతకుముందు శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో స్వామివారిని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. ఆలయం వద్దకు రాగానే ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం టిటిడి ఛైర్మెన్ కు తీర్థప్రసాదాలను అందించారు.

### కల్యాణ వేదికను పరిశీలించిన టిటిడి ఛైర్మెన్

ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా, అన్నప్రసాదాల పంపిణీ, కల్యాణాన్ని భక్తులు ఆనందంగా వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఎస్పీ శ్రీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సివీఎస్వో శ్రీ కే వి మురళీకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి..!

## జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా



కడప, మహి న్యూస్ మార్చి 16 : రెవెన్యూ సమస్యల పరిష్కార ప్రాధాన్యత తోపాటు.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా.. చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని జేసీ డా. నిధి మీనా సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జేసీ డా. నిధి మీనా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన అధికారులతో జేసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా



అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి శాఖ జిల్లా అధికారితో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. భూ వివాదాల శాశ్వత, సమగ్ర పరిష్కారానికి పిజిఆర్ఎస్ సేవలతో పాటు ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన పలువురు అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించి.. సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారన్నారు.

### "రైతన్నా మీకోసం" వారోత్సవాలను విజయవంతం చేయండి...

ఈ నెల 16 వ తేదీ నుండి ఈ నెల 25 వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాలను జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రతిష్టాత్మకంగా చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్ లో సాగు పద్ధతుల పై అవగాహన, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, మరియు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు.. ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశు గ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసిలు వెంకటేశ్వర్లు, రంగస్వామి, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, గ్రౌండ్ వాటర్ డిడి మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యవంతం గా విస్తృత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

## బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు : టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి



కడప జిల్లా/ఒంటిమిట్ట మహి న్యూస్ మార్చి 26: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన సేవలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను



ఆదేశించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్ట టీటీడీ అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



ముఖ్యంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు,ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్కులు, సూచిక బోర్డులు, పారిశుద్ధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి అన్ని విభాగాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.

### బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు : టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి



శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ మరియు పుష్పాలంకరణలు చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీవారి సేవకులు, పోలీస్ సిబ్బంది,టీటీడీ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వేసవి దృష్ట్యా కళ్యాణ వేదిక వద్ద నీటితో పిచికారీ చేయాలని,వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పార్కింగ్ సమస్యలు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. గ్యాలరీల్లో నిర్వహణ పటిష్టంగా ఉండాలని, ప్రతి గ్యాలరీలో అన్నప్రసాదాలు, తాగునీరు, శ్రీవారి సేవకులు మరియు సంబంధిత అధికారిని ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు ప్రణాళికాబద్ధంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణం తో



బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

### భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత : సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు పోలీసుల సమన్వయంతో పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నామని టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తెలిపారు. కమాండ్ కంట్రోల్ ద్వారా భక్తులకు సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది, శ్రీవారి సేవకులు ఈ నెంబర్ ద్వారా సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు, టీటీడీ సీఈ సత్యనారాయణ, ఎస్.ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, నరసింహమూర్తి,డిప్యూటీ ఈవోలు సెల్వం, శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జి.ఎల్.ఎన్. శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com